ఆర్ ఎస్ ఎస్ x భారతదేశం

# రాజ్యాంగ దినం,
# అసహనాలపై పార్లమెంటులో చర్చ


రచన

**సీతారాం ఏచూరి**

**ఎం.డి. సలీం**

అనువాదం

**కె. ఉషారాణి**

**మురళీధర్**



## భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు)

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీ

TITLE : Parliament Debate on "Constitution Day" and Against Intolerance

ప్రథమ ముద్రణ : మే, 2016

వెల : ₹. 10/-

**ప్రతులకు**

PSBH

**ప్రజాశక్తి బుక్‌హౌస్**
27-1-64, కారల్‌మార్క్స్ రోడ్,
విజయవాడ -520 002, ఫోన్ : 0866 - 2577533.

**బ్రాంచీలు**
విశాఖపట్నం, కాకినాడ, విజయవాడ, గుంటూరు,
ఒంగోలు, నెల్లూరు, తిరుపతి, కర్నూలు

**ముద్రణ**
ప్రజాశక్తి డైలీ ప్రింటింగ్ ప్రెస్, విజయవాడ
website : www.psbh.in
psbhap@gmail.com

121262

# విషయసూచిక


- ప్రవేశిక

  **బృందాకరత్** **5**

- పునరద్ఘాటించే ఈ నాటకం ఇక చాలు

  *రాజ్యసభలో సీతారాం యేచూరి ప్రసంగం...*

  **సీతారాం ఏచూరి** **9**

- హేతుబద్ధ ప్రజాస్వామ్య భారతం దిశగా

  *లోక్‌సభలో మహమ్మద్ సలీం ప్రసంగం*

  **ఎం.డి. సలీం** ***23***

# ప్రవేశిక

భారతదేశ వ్యతిరేకి ఆరెస్సెస్ అన్న శీర్షికన భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) ఆరు లఘు గ్రంథాలను ప్రచురించింది.

ప్రముఖ మేధావులు, రాజకీయ నాయకులు తదితరుల రచనలతో యీ లఘు గ్రంథాలు కూడి వున్నాయి. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) ఆవిర్భవించిన నాటినుండి నేటి వరకు అది నిర్వహించిన, నిర్వహిస్తున్న తిరోగమన, విచ్ఛిన్నకర పాత్రను యీ లఘు గ్రంథాలు సాకల్యంగా వివరిస్తున్నాయి.

ఇవి: 1) ఖాకీనిక్కర్లు కాషాయధ్వజాలు 2) ఆర్.ఎస్.ఎస్. సైద్ధాంతిక కపటత్వం 3) గొడ్డు మాంస రాజకీయం మత విద్వేష వ్యూహం 4) ఆర్.ఎస్.ఎస్, బిజెపి ఆధ్వర్యంలో నయా ఉదారవాద విధానాలు 5) చరిత్ర, విజ్ఞాన శాస్త్రాలపై బిజెపి దాడి 6) రాజ్యాంగ దినం, అసహనాలపై పార్లమెంటులో చర్చ అన్న అంశాలపై 2015 నవంబరులో పార్లమెంటులో చర్చ సందర్భంగా రాజ్యసభ, లోకసభల్లో పార్టీ ప్రధాన కార్యదర్శి సీతారామ్ ఏచూరి, పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు మహమ్మద్ సలీంలు చేసిన ప్రసంగాలు.

ఈ లఘు పుస్తకాలలోని వ్యాసాలలో వుదహరించిన అనేక వుటంకింపులు ప్రధానంగా ఆరెస్సెస్ స్థాపకులు, ప్రత్యేకించి రెండవ సర్‌సంఘ్‌ఛాలక్ అయిన ఎం.ఎస్. గోల్వాల్కర్ రచనల నుండి యిచ్చినవేనన్న విషయాన్ని గుర్తుంచు కోవాలి. ఆరెస్సెస్ చేపట్టే సమకాలీన కార్యకలాపాలకూ ఆ రచనలకు సంబంధమేమిటని

ఎవరైనా ప్రశ్నించవచ్చు. ఈ రచనలే యిప్పటికీ ఆరెస్సెస్ భావజాలానికి ఆకరంగానూ, దాని ప్రాపంచిక దృక్పథాన్నీ, కార్యాచరణనూ నిర్ధేశించేవిగానూ వున్నాయి. మనము లేదా మన జాతీయతా నిర్వచనము, పాంచజన్యం అన్న గ్రంథాలను గోల్వాల్కర్ రచించి ముప్పాతిక సంవత్సరాల కాలం గడచి వుండవచ్చు. అయినప్పటికీ హిందువుల కోసమే హిందూస్థాన్ అంటూ ప్రస్తుత ఆరెస్సెస్ అధినేత మోహన్ భగవత్‌తో సహా ఆయనకు ముందున్న ఆరెస్సెస్ అధినేతలు చేసిన విషపూరిత వ్యాఖ్యలన్నీ వీటి ఆధారంగానే పుట్టుకు వచ్చాయి. గడచిన యీ అన్ని సంవత్సరాలలో ఆరెస్సెస్‌గానీ, లేదా, దాని రాజకీయ అవతారమైన బిజెపీగానీ ఆరెస్సెస్ స్థాపకులు రూపుదిద్దిన యే ఒక్క సూత్రాన్నయినా తిరస్కరించే సంగతి అలావుంచితే కనీసం వాటినుంచి విడగొట్టుకున్నట్లు చూపించే ఒక్క ప్రకటనగానీ, ప్రచురణగానీ లేనేలేదు. తద్విరుద్ధంగా ప్రస్తుత ప్రధాన మంత్రి తన పుస్తకంలో గోల్వాల్కర్ జీవితాన్ని గురించి రాస్తూ ఆయనను 'కాంతి పుంజం' అనీ, తనకు స్ఫూర్తినిచ్చిన వారిలో ఒకరనీ పేర్కొన్నారు. కనుక యీ లఘు గ్రంథాలలో వుదహరించిన వుటంకింపులు ఆరెస్సెస్ భావజాలాన్ని వివరిస్తాయి. కొన్ని పునరుల్లేఖనాలు వుంటాయి, ఇవన్నీకూడా విదేశీ ఫాసిస్టులైన హిట్లర్ నాజీల నుంచీ, ముసోలినీ బ్లాక్‌షర్ట్‌ల నుంచీ స్ఫూర్తి పొందినవే, ఆరెస్సెస్ 'మౌలికతను'అవగాహన చేసుకోవటానికివి వుపయోగ పడతాయి.

ఆరెస్సెస్ గతాన్ని తవ్వితీయవలసిన అవసరమున్నదా, అనుద్దేశంగానైనా వాటి ప్రాధాన్యాన్ని యివి హెచ్చించటం లేదా అన్న ప్రశ్నలు తలయెత్తవచ్చు. ఈ లఘు గ్రంథాలలోని పలు వ్యాసాలు తెలియ చెప్తున్నట్లుగా 'అన్యులకు' వ్యతిరేకంగా హింసను ప్రేరేపించేటందుకై ఆరెస్సెస్ అతి హేయమైన పద్ధతులను అనుసరిస్తున్నది. ఇందుకుగాను మత భావనలను వుపయోగించు కోవాలని, అదేవిధంగా యీనాటికీ మన ప్రజలలోని అట్టడుగు తరగతుల వారిని ప్రభావితం చేస్తున్న సామాజిక అసమానతల, లింగ తారతమ్యాల ప్రాతిపదికను కలిగివున్న సంప్రదాయాలను, విశ్వాసాలను వినియోగించు కోవాలని ప్రయత్నిస్తున్నది. ఆరెస్సెస్ బోధించే హిందూత్వ అనేది వి.డి. సావర్కార్ రూపుదిద్దిన రాజకీయ భావన మాత్రమే. సాధారణ హిందూ విశ్వాసులకిది చాలాదూరం. రాజకీయ ప్రయోజనాల కోసం మతాన్ని

వినియోగించు కోవటాన్ని వ్యతిరేకించి పోరాడేవారు తమ పోరాటం యొక్క లోతుపాతులు తెలుసు కోవలసిన అవసరం ఎంతైనా వున్నది.

వేర్వేరు మత విశ్వాసాలకు చెందిన విభిన్న ఛాందసవాద శక్తులు మతాన్ని రాజకీయాల కోసం వుపయోగ పెట్టుకుంటున్నాయి. ముస్లిం మత ఛాందసవాదులు అంతకంతకూ ముస్లిం యువజనుల్లోకి చొచ్చుకు పోవటం తీవ్రమైన ఆందోళన కల్గిస్తున్నది. ఈ శక్తులను ఏకాకులను చేసి వెనక్కు కొట్టవలసి వుంది.

జాతికి ప్రాతినిధ్యం వహిస్తున్నామంటూ తప్పుడు రీతిలో చెప్పుకునే మెజారిటీ హిందూ ఛాందసవాదులు నుంచి ముస్లిం ఛాందసవాదులు ప్రోత్సాహాన్ని పొందుతున్నారు. పరస్పర విరుద్ధ శక్తులుగా కనిపించే వీరు ఒకర్నొకరు బలపరచుకుంటూ మౌలిక సమస్యల నుంచి ప్రజల దృష్టిని మరలిస్తున్నారు.

నరేంద్రమోడీ నేతృత్వాన బిజెపీ ప్రభుత్వం కేంద్రంలో తిష్టవేయడంతో, గతంలో అటల్ బిహారీ వాజపేయి హయాంలోవలె అధికార యంత్రాంగానికి ఆరెస్సెస్ దగ్గర కావటమేకాక, వాస్తవంలో ప్రభుత్వాన్ని అదుపుచేసే స్థాయికి చేరింది. మంత్రుల పనితీరు గురించి ఆరెస్సెస్ నాయకులకు నివేదికలను సమర్పించినపుడే అసలైన నాయకులెవరో స్పష్టమైంది. కనుక ఆరెస్సెస్ నిజస్వరూపాన్నీ, ప్రభుత్వంతో దానికున్న సంబంధాలనూ, యీనాడు రాజ్యాంగేతర శక్తిగా అది అధికారాన్ని చెలాయించటం గురించి బహిర్గతం చేయవలసి వుంది.

అంతేకాక నిజానికి నరేంద్ర మోడీ ఒక ప్రచారక్, అంటే, ఆరెస్సెస్ భావజాలానికీ, దాని సిద్ధాంతాలకూ, కార్యచరణకూ కట్టుబడిన పూర్తికాలపు కార్యకర్త. ఒక ప్రచారక్, భారత ప్రధాన మంత్రిగా మారటం ఆరెస్సెస్ పథకంలో పెద్ద ముందడుగు. గుజరాత్–2002, ఆయన నేతృత్వంలో సాగిన హిందూరాష్ట్ర పథకం యొక్క ఫలితం, ఒక ప్రయోగం. దీనికి ఆరెస్సెస్ పూర్తి మద్దతు వున్నది. 2014 లోకసభ ఎన్నికల్లో పార్టీ విజయాన్ని సాధించి పెట్టేదెవరన్న విషయమై 2013–2014లో బిజెపీలో విభేదాలు తలెత్తినపుడు మోడీ అభ్యర్థిత్వానికి ఆరెస్సెస్ వెన్నుదన్నుగా నిలవటమే కాక ప్రత్యక్షంగా జోక్యం చేసుకుని ఎల్.కె. అద్వానీ తదితర సీనియర్ నాయకుల వ్యతిరేకతను రెచ్చకొట్టింది. ఒకప్పుడు ఆరెస్సెస్‌లో తనకు సహచరులూ, యీనాడు బిజెపీ ప్రభుత్వంలో వున్నవారు పదేపదే

మతవుద్రికత్తలను రెచ్చగొట్టే చర్యలకూ, ప్రకటనలకూ పాల్పడుతున్నప్పటికీ వారిపై చర్య తీసుకోవటానికి ప్రధాన మంత్రి నిరాకరణ ఆరెస్సెస్‌పట్ల ఆయనకున్న విధేయతను తెలియచెప్తున్నది. భారతదేశపు ప్రధానమంత్రి ముందుగా ఆరెస్సెస్ కార్యకర్త.

కనుక ఆరెస్సెస్ దేనికి ప్రాతినిధ్యం వహిస్తున్నదో దానికి సంబంధించిన వాస్తవాలు, కార్యకలాపాలు, విశ్లేషణా అందచేయ వలసిన అవసరం వున్నది. లౌకికవాద, ప్రజాస్వామ్య, సమానత్వ సూత్రాలను పరిరక్షించి పటిష్టం చేసేందుకై జరిగే పోరాటంలో యీ లఘు పుస్తకాలు వుపయోగ పడగలవనే మేము ఆశిస్తున్నాము.

ఈ వ్యాసాలను రచించి యిచ్చిన వారికీ, వీటిని వెలికి తీసుకువచ్చేందుకు తోడ్పడిన కామ్రేడ్స్‌కు, పార్టీ మిత్రులకు కేంద్ర ప్రచురణల తరపున మేము కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాము. వీటి నిమిత్తం వుపయోగించు కోవడానికి అనుమతి యిచ్చిన కార్టూనిస్టులకు కూడా మేము ధన్యవాదాలు తెలుపుకుంటున్నాము.

**బృందాకరత్**

పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు

# పునరద్ఘాటించే ఈ నాటకం ఇక చాలు

***రాజ్యసభలో సీతారాం యేచూరి ప్రసంగం...***

ఈ సమావేశాలు ప్రకటించక ముందే మా పార్టీ, డా. అంబేద్కర్ 125 వ జయంతి సందర్భంగా ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేయమని డిమాండ్ చేయాలని నిర్ణయించింది. అందులో ఇప్పుడు అవసరమయిన కొన్ని కొత్త చట్టాలు రూపొందించి, అమలు చేయవచ్చన్నది మా అభిప్రాయం. ప్రభుత్వ లెక్కల ప్రకారమే, ఈ ప్రభుత్వం పదవిలోకి వచ్చిన 2014 సం॥ నుండి దళితులపై దాడులు 19% పెరిగాయి. 2015లో ఫరిదాబాద్‌తో, అహమ్మద్‌నగర్ లాంటి అనేక చోట్ల దళితులపై దాడులు జరగడం మనం చూసాం.

అందువలన మనం కొన్ని కొత్త చట్టాలు చేయవలసి ఉంది. కొన్ని పాత చట్టాలను ప్రతిపాదిస్తున్నాం. ఆర్థికరంగంలో జరిగిన మార్పులను దృష్టిలో ఉంచుకుని ప్రైవేటు రంగంలో, ఇప్పుడు విద్యారంగంలో ఉన్న మాదిరిగానే, రిజర్వేషన్లు కల్పించాలని కోరుతున్నాం. ఈ అంశంపై ఒక చర్చ జరిగి ఒక చట్టం చేయవలసి ఉంది. ఎస్.సి, ఎస్.టి సబ్‌ప్లాన్‌కి ఒక చట్ట బద్దత కల్పించి,రిజర్వేషన్లను వృత్తి విద్యా కోర్సులలోనూ, పైచదువులలో కూడా అమలు చేయాలని కోరుతున్నాం. జాతీయ అశ్పృశ్యతా నివారణ 'మిషన్'ను అస్పృశ్యతను నివారించేందుకు ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలను కోరుతున్నాం. పార్లమెంటులోని

'సఫాయి' కార్మికుల స్థితిగతులు మనం చూస్తూనే ఉన్నాం. అందువలనే ఈ సమస్యల పరిష్కారానికి కొన్ని కొత్త చట్టాలు కావాలి.

మనం డా. అంబేద్కర్ కలలుకన్న సామాజిక న్యాయాన్ని అందించేందుకు అవసరమయిన అన్ని చట్టాలను చేయలను మేం కోరుతున్నాం.

కాని ఇప్పుడు డా.అండేద్కర్ రచించిన రాజ్యాంగంపై నమ్మకం ఉందని ప్రభుత్వం పునరుద్ఘాటిస్తున్నది. అసలు పునరుద్ఘాటించాల్సిన అవసరమేముంది. ఇక్కడున్న మనమందరం రాజ్యాంగంపై ప్రమాణం చేసి ఇక్కడికి వచ్చాం. ఇప్పుడు మనం పునరుద్ఘాటిస్తాం అంటే అర్ధమేమిటీ? రాజ్యంగదినం అంటే ఏమిటీ?

ఒకసారి చరిత్ర తిరగేయండి. నవంబరు 26వ తేదీన రాజ్యాంగ అసెంబ్లీ అద్యక్షుడు ఈ రాజ్యాంగంపై సంతకం చేసారు. అది ఓటింగ్‌కి పెట్టబడింది. ముసాయిదా ఆమోదించబడింది. 1950, జనవరి 26 వ తేదీన భారతదేశం రిపబ్లిక్ (గణతంత్ర) దినంగా అమోదించబడి, ఈ మూసాయిదా రాజ్యాంగంగా మారుతుందని, చట్టం చేయబడుతుందని, ఆమోదించబడింది. ఇందుకు ప్రభుత్వం ఏం సమాధానం చెపుతుంది? 1949 నవంబరు 26 నుండి 1950 జనవరి 26 వరకు ఏచట్టం అమలు జరిగిందో ప్రభుత్వం సమాధానం చెప్పాలి. ఈ రాజ్యంగమేనా? ఇది తెలుసా? ఈ రెండు నెలలు భారతదేశం, బ్రిటన్ ప్రధానమంత్రి అట్లీచేత లండన్‌లోని హౌస్ ఆఫ్ కామన్స్ లో ప్రవేశపెట్టిన భారతదేశ స్వాతంత్రచట్టం, 1947, ప్రకారం పాలించబడింది. ఈ చట్టం జనవరి 26 వ తేది రాజ్యంగంగా ఆమోదించబడి చట్టరూపం దాల్చింది. మరిప్పుడు 65సం॥ రాల తరువాత రాజ్యంగం 'అవతరణ దినంగా', చట్టం రూపం దాల్చిన దినంగా ఎందుకు చెప్పుకున్నారు? మరి ఈ నవంబరు 26 వ తేది ఏమిటి? ఆరోజు రాజ్యంగ ఎసెంబ్లీ ముసాయిదాను ఆమోదించింది. కాని అదింకా చట్టం కాలేదు. 1950 జనవరి, 26న మాత్రమే ఈ ముసాయిదా చట్టం రూపం దాల్చింది. రాజ్యంగ అసెంబ్లీ మళ్ళీ, 1950 జనవరి 24-25, న సమావేశమై 'జనగణమన'

మన జాతీయగీతంగా ఆమోదించింది. ఈ రాజ్యంగం లోని 395 క్లాజులకు గాను 15 మాత్రమే ఆరోజు ఆచరణ లోకి వచ్చాయి. 1950 జనవరి 26న మాత్రమే రాజ్యంగం పూర్తిగా ఆమోదం పొందింది.

అందువలన ఈ రోజు కోత్తగా ఏం వచ్చింది? భారత రాజ్యాంగంలో కొత్తగా చేర్చబడిన అంశం ఏమిటి? మనం కొత్తగా దేనిని మననం చేసుకుంటున్నాము? కొన్ని అసంగతమయిన సందర్భాలను ప్రత్యేకంగా చిత్రించి ఈ సభగౌరవాన్ని తగ్గిస్తున్నామని చెప్పడానికి నేను బాధ పడుతున్నాను. నవంబరు 26 అంటేనూ, డా॥ అంబేద్కర్ అంటేనూ మాకు ఎంతో గౌరవం ఉంది. ఆ మాటకొస్తే అందరిపై మాకు గౌరవం ఉంది. జవహర్‌లాల్ నెహ్రూ ప్రవేశపెట్టిన విశేషమయిన (Objective) తీర్మానాలు తో రాజ్యాంగ సభ (కాన్స్‌టిట్యూషన్ ఎసెంబ్లీ) ప్రారంభమయిందని ఈ ప్రభుత్వానికి తెలుసా? రాజ్యంగసభ కలిసిన పదకొండుసార్లలో ఆరుసార్లు చర్చ ముసాయిదా మీద కాక విశేషమయిన (Objective) ఈ తీర్మానాలపై జరిగిందని ఈ ప్రభుత్వానికి తెలుసా? ఈ తీర్మానాలలో అధిక భాగం జవహర్‌లాల్ నెహ్రూ ప్రతిపాదించినవే. ఇదీ చరిత్ర. సాధారణంగా గెలిచినవారు చరిత్ర వ్రాస్తారు. కాని ఇక్కడ గెలిచినవారు చరిత్ర తిరగవ్రాసే ప్రయత్నం చేస్తున్నారు. ఈ చరిత్రే మన వారసత్వం. ఈ సభాధ్యక్షుని మాదిరిగా నేనూ స్వాతంత్రం వచ్చిన తరువాతే పుట్టాను. ఇక్కడున్న చాలామంది స్వాతంత్ర్యానంతరం పుట్టిన వారమనే నేననుకుంటున్నాను. మనందరికీ ఇది వారసత్వంగా సంక్రమించిన చరిత్ర. మనం ఈ చరిత్రలో వేలు పెట్టి మార్చే ప్రయత్నం చేయకూడదు. కొత్త చరిత్ర వ్రాసేయకూడదు. ఇక ఇప్పుడు ఈ రాజ్యాంగ దినం ఎందుకో చూద్దాం? నేననుకోవడం తమకు స్వాతంత్ర్యోద్యమంలో ప్రమేయం లేనందు వలన అందులో జొరబడేందుకు చేస్తున్న ప్రయత్నమిదని, కాని అదెలా సాధ్యమో నాకు తెలుసుకోవాలనుంది.

ఈ ఆదేశం ఎలా ఇవ్వబడిందీ? 'ప్రతి సంవత్సరం నవంబరు 26వ తేదీ రాజ్యాంగ దినంగా ఉత్సవం జరుపుకోవాలని' గజెట్ నోటిఫికేషన్ ఇవ్వబడింది.

నవంబరు 19వ తేదీ గజెట్‌లో ఈ నోటిఫికేషన్ ఉన్నది. సామాజిక న్యాయం, ఎన్‌డోవ్‌మెంట్స్ మంత్రిత్వ శాఖ ఈ నోటిఫికేషన్ జారీచేసింది. సామాజిక న్యాయం, ఎన్‌డోవ్‌మెంట్ శాఖ ఏరోజు జాతీయ దినం జరుపుకోవాలో నిర్ణయిస్తుందా?

ఈ గజెట్ నోటిఫికేషన్ నవంబరు 19వ తేదీన రాగా మానవ వనరుల మంత్రిత్వ శాఖ నవంబరు 10వ తేదీనే 'నవంబరు 26వ తేదీ రాజ్యాంగ దినంగా ఉత్సవాలు జరుపమని అన్ని పాఠశాలలకు సర్క్యులర్ ఎలా జారీచేసిందో నేను తెలుసుకోవాలనుకుంటున్నాను. ఏం జరుగుతున్నదిక్కడ? మీకొక ఉత్సవ నిర్వహణ యాజమాన్యం ఉన్నదా? జాతీయోద్యమంలో మీరు చొరబడాలనుకుంటున్నారా? ఈ చర్చలలో కమ్యూనిస్టుల పాత్ర గురించి చర్చిస్తారని నాకు తెలుసు. ఇది పాత ఆరోపణే.

మేము డా. అంబేద్కర్‌ను ఎప్పుడూ గౌరవిస్తాం. అయితే ఈ కొత్త ఉత్సవం జరపడానికి కారణం నాకు తెలియజేస్తారా! ఉత్సవం జరుపుకోవాలనుకుంటే మాకేం అభ్యంతరం లేదు. అయితే అందుకు సరైన సందర్భం ఉండాలన్నదే నా అభిప్రాయం.

మీరు శ్యాంప్రసాద్ ముఖర్జీపై అనేక ప్రశ్నలు లేవనెత్తారు. వాటికి నేను సమాధానాలు చెప్తాను. మీరు కమ్యూనిస్టుల గతం గురించి ప్రశ్నించారు. ఈ సందర్భంగా నేను రెండు ప్రశ్నలు వినిపిస్తాను. 1942లో బ్రిటిష్ బొంబాయి హోమ్ శాఖ, క్విట్ ఇండియా ఉద్యమ సందర్భంగా గమనించిందేమిటంటే, "సంఘ్ చట్టాన్ని తుచ తప్పకుండా పాటిస్తూనే ఉంది. ముఖ్యంగా 1942 ఆగస్టులోని అల్లర్లలో పాల్గొనలేదు" ఇది బ్రిటిష్ ప్రభుత్వ రిపోర్టు.

1942 క్విట్ ఇండియా ఉద్యమ వజ్రోత్సవ వేడుకలు 1992 అర్థరాత్రి సెంట్రల్ హాల్‌లో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసుకుని జరుపుకున్నాం. అందులో కూడా శంకర్ దయాళ్‌శర్మ కమ్యూనిస్టుల గురించి ఇలా అన్నారు.

"కాన్పూరు, జమ్‌షెడ్‌పూర్, అహమ్మదాబాద్ మిల్లులలో పెద్ద పెద్ద

సమ్మేలు జరిగిన తరువాత 1942, సెప్టెంబర్ 5వ తేదీ లండన్‌లోని రాష్ట్ర కార్యదర్శికి వ్రాసిన ఓ ఉత్తరంలో కమ్యూనిస్టుల గురించి ఈ విధంగా ఉటంకించారు. “ఎక్కువమంది కమ్యూనిస్టు సభ్యుల నడతను పరిశీలించినట్టయితే ఒక విషయం మనకు స్పష్టంగా తెలుస్తుంది - వారు బ్రిటిష్ వ్యతిరేక విప్లవకారులు”.

ఇది భారత రాష్ట్రపతి పార్లమెంటు కేంద్ర హాలులో చెప్పిన మాట. అంచేత ఇప్పుడయినా కమ్యూనిస్టులపై అవాకులు చవాకులు ఆపండి. మీరు చరిత్ర ‘అల్లుకున్నారంటే’ మాకు అభ్యంతరకరంగా ఉంది. శ్యాంప్రసాద్ ముఖర్జీ గారు మంచి వ్యక్తి. ఆయన నెహ్రూ గారి కేబినెట్‌లో ఉండేవారు. ఆ తరువాత తప్పుకున్నారు. ఒక రాజకీయ పార్టీ ఏర్పాటు చేయాలనుకున్నారు. ఈ విషయాలు ఆర్.ఎస్.ఎస్ రికార్డులలో లేవా? అప్పుడు గోల్‌వాల్‌కర్ నలుగురు స్వయం సేవకులను శ్యాంప్రసాద్ ముఖర్జీ గారి వద్దకు పంపి ఓ రాజకీయ పార్టీని స్థాపించమని కోరలేదా? ఇది మీ రికార్డుల నుంచి ఉటంకిస్తున్నదే. ఆ నలుగురూ, ఎల్.కె. అద్వానీ, అతల్ బిహారీ వాజ్‌పాయ్, దీన్ దయాళ్ ఉపాధ్యాయ, ఎస్.ఎస్. భండారీ. ఈ నలుగురినే కొత్త రాజకీయ పార్టీ నిర్మించేందుకు పంపినవారు, ఇది గాంధీ హత్య తదనంతరం ఆర్.ఎస్.ఎస్.ని నిషేధించి, ఆ నిషేధాన్ని ఎత్తివేసేందుకు కొన్ని షరతులు సర్దార్ పటేల్ పెట్టడం వలన జరిగింది. ఆ షరతులలో ఒకటి ఆర్.ఎస్.ఎస్. రాజకీయాలలో పాల్గొనకూడదు. అందువలన మీకొక రాజకీయ వేదిక కావలసి వచ్చింది. ఇదే జనసంఘ్, ఈ నాటి బిజెపి.

ఈ సభా నాయకుడు ఈ రోజు చాలా విషయాలు చెప్పారు. కొన్ని భాగాలు చదివి వినిపించారు. ఆయన రాజ్యాంగంలోని 44 ఆర్టికల్ చదివి వినిపించారు ఆయన “రాజ్యాంగం పౌరుల కోసం ఒక ఉమ్మడి పౌరసత్వ చట్టాన్ని తెచ్చే ప్రయత్నం చేస్తుంది” అన్నారు. అలాగే వ్యవసాయ, పశుపోషణలకు సంబంధించిన కొన్ని ప్రశ్నలూ లేవనెత్తారు. ఇది ఆదేశిక సూత్రాలు (Direc-

tive Principles) అని వీటిని అమలు చేయడం సాధ్యపడదని నేను అప్పుడే చెప్పాను. అవేమంటున్నాయి?” రాష్ట్రాలు బలహీన తరగతుల ప్రజల చదువు, ఆర్థిక స్థితిగతులు అభివృద్ధి చేసేందుకు గాను ప్రత్యేక శ్రద్ధ వహించాలి” బాబాసాహెబ్ అంబేద్కర్ చెప్పేదేమిటి? అదే కదా! ఆర్టికల్ 46, 47 కూడా అదే విషయాన్ని చెప్తున్నాయి. “రాష్ట్రాలు పోషకాలలో స్థాయిని పెంచాలి. జీవన ప్రమాణాలను పెంచాలి. దేశంలో అత్యధికంగా పిల్లలు పోషకాహారం లేక ఉన్నారన్నది వాస్తవం కాదా? ప్రపంచంలోని సరైన ఎదుగుదల లేని పిల్లలలో అత్యధికులు మన దేశంలోనే ఉన్నారన్న విషయం మనకు అవమానకరం కాదా? ఇదే రాజ్యాంగంలోని మార్గదర్శకాన్ని నిర్దేశించే ఆర్టికల్ 47 ఏం చెప్పింది? మీకు నచ్చిన అంశాన్ని మాత్రమే మీరు ఎంచుకోవడం వలన మిమ్మల్ని అనుమానించవలసి వస్తోంది. ఆర్టికల్ 51A(p) చెప్పే ప్రాథమిక భాధ్యతలలో ఇలా ఉంది.” “ఈ దేశ గొప్ప విలువలను బహుముఖ సాంస్కృత వారసత్వాన్ని సంరక్షించాల్సి బాధ్యత ప్రతి పౌరుని పైనా ఉంది”. 51A (h) ఎంచెపుతున్నది? శాస్త్రీయ ఆలోచన, మానవత్వం, తెలుసుకోవాలన్న ఉత్సాహం, సంస్కరించుకోవడం అభివృద్ధి” చేయాలి. గణపతికి ప్లాస్టిక్ సర్జరీ జరిగిందని, మహాభారతంలో స్టెన్ట్ టెక్నాలజీ వల్ల కర్ణుడు పుట్టాడని, టెస్ట్‌ట్యూబ్ పిల్లల పుట్టారని చెప్పడం ఏం శాస్త్రీయ ఆలోచనలన పెంచే విధానం? అదీ ఓ ప్రధాన మంత్రి నోటినుండి ఇటువంటి మాటలు రావడం?! ఏం జరుగుతున్నది? ఏం అమలవుతున్నది! మీరు ఏం అమలుచేద్దామనుకుంటున్నారు? మీరు కేవలం పచ్చి హిందూత్వ ఎజెండాను అమలు చేయాలనుకుంటున్నారు. మీరు ఆవును రక్షించే పనిని తిరిగి అమలు చేయాలనుకుంటున్నారు. అంటే పౌరులందరి సమాన స్వేచ్ఛ అన్నది ప్రశ్నార్ధకం అయింది. ఆయన 30వ ఆర్టికల్‌ని ఉటంకిస్తూ ఇది ఆర్టికల్ 29, 30 కి వ్యతిరేకంగా ఉందన్నారు. ఆర్టికల్ 15 ప్రకారం రాజ్యం పౌరుల మతం, జాతి, కులం, లింగం, పుట్టిన ప్రదేశం ఆధారంగా గాని, వాటిలోని ఏ ఒక్కదాని ఆధారంగాగాని వివక్షత చూపకూడదు. ఇది పౌరుని ప్రాథమిక హక్కు. ఆయన

ఆర్టికల్ 29, 30 ఒకదాని కొకటి విరుద్ధమంటున్నారు. ఏ న్యాయవాదికైనా, ప్రతి హక్కుకూ కొన్ని పరిమితులుంటాయన్నది తెలుస్తుంది. అలాగే ఆర్టికల్ 15కు ఉన్న పరిమితులను ఆర్టికల్ 29, 30 లలో వివరించడం జరిగింది. వీటిలో మైనారిటీలకు వారి మతానికి సంబంధించిన హక్కులు ఇవ్వబడ్డాయి. మైనారిటీలంటే కేవలం మైనారిటీ మతస్తులే కాదు. మైనారిటీ భాషా వాడే వారు కూడా. రాజ్యాంగంలోని ఈ వైరుధ్యాల గురించి ఈరోజు డా॥అండేద్కర్ ఉంటే ఏమనేవారు? "సహనాన్ని వ్యాపింజేయడం ప్రతి పౌరుని భాధ్యత. అంతేకాని అసహనాన్ని వ్యాపింపజేయడంకాదు." అనేవారు.

ఇదే ఈరోజు వివాదాస్పద విషయం. నేను వార్తా పత్రికలో మన హోమ్ మినిస్టర్ గారు 'రాజ్యాంగంలో సెక్కులరిజం చొప్పించబడింది. అదే అన్ని సమస్యలకు మూలం' అన్నారని చదివాను. ఆయన అమీర్ ఖాన్‌ను ఎద్దేవా చేస్తూ, "అంబేద్కర్ దేశాన్ని వదిలి పారిపోవాలనుకోలేదు. ఇక్కడే ఉండి పోరాడారు." అన్నారు. నిజానికి అమీర్‌ఖాన్ అన్నది కూడా అదే. అమీర్ ఖాన్ ఇక్కడే ఉండి పోరాడుతున్నందుకు నాకు సంతోషంగా ఉంది. ఇప్పుడు వామపక్షాలు ఈ పోరాటాలను స్పాన్సర్ చేస్తున్నాయంటున్నారు. వీరందరినీ మా పక్షంలో చేరుస్తున్నందుకు ధన్యవాదాలు. మా బలం పెరుగుతున్నది. మీరొక విషయం గుర్తించాలి. అంబేద్కర్ దేశం వీడిపోలేదు. ఆయన దేశభక్తుడు. కాని ఆయన హిందూమతాన్ని విడిచిపెట్టి బౌద్ధమతాన్ని స్వీకరించారు. మీకు ఈ విషయం జ్ఞాపకం ఉన్నదా? అలా ఎందుకు జరిగింది? ఇక్కడే అసహనం ప్రస్థావన వస్తుంది. ఇవన్నీ మళ్ళీ చరిత్రకు సంబంధించిన అంశాలే. మీరు వాటిని తుడిపివేయలేరు. నవంబరు 25వ తేదీ అంబేద్కర్ ప్రసంగాన్ని చూద్దాం. ఆయన "చరిత్ర పునరావృతం అవుతుంది". "మనం మనస్వతంత్రాన్ని తిరిగి పోగొట్టుకుంటామా......" అని మన సభానాయకుడు పాక్షికంగా ఉటంకించారు. నేను దాన్ని పూర్తి చేస్తాను". "చరిత్ర పునరావృతమవుతుందా" అంటే మనం

మన స్వరాజ్యాన్ని తిరిగి పోగొట్టుకుంటామా?" "భారతదేశప్రజలు తను దేశాన్ని మతం కన్నా మిన్నగా చూస్తారా? లేక మతాన్ని దేశం కన్నా మిన్నగా చూస్తారా? నేను చెప్పలేను.

మన సభానాయకుడు అన్నట్టుగా డా॥అంబేద్కర్ ఈ రోజు మన మధ్యనుంటే ఈ ప్రశ్నవేసేవారు కాదు. "భారతీయులు తమ మతాన్ని దేశానికన్నా మిన్నగా చూడాలని బలవంత పెట్టబడుతున్నారనేవాడు. అదే అసహనం. ఈరోజు దేశ వ్యాప్తంగా ఉన్నదదే. అంబేద్కర్ అన్నట్టుగానే పార్టీలు మతానికి దేశానికన్నా ఎక్కువ ప్రాముఖ్యత ఇచ్చినట్టయితే మళ్ళీ మన స్వాతంత్రం రెండవసారి ఇరుకునపడే అవకాశం ఏర్పడుతుంది. పూర్తిగా కోల్పోయే ప్రమాదముంది. ఇటువంటి పరిస్థితి రాకుండా మనం అప్రమత్తంగా ఉండాలి. మన స్వాతంత్రాన్ని చివరి రక్తపుబొట్టు వరకు కాపాడుకునేందుకు మనం పట్టుదలతో ఉండాలి."

ఈరోజు నేను ఈ అసహనానికి వ్యతిరేకంగా నిలబడుతున్నానంటే, నేను డా॥ అంబేద్కర్ చెప్పిన మాటలను అక్షరాలా పాటిస్తున్నాను. ఎవరైనా డా॥అంబేద్కర్ చెప్పినది చేయాలనుకంటే ఇదే చేయాలి. నేను అదే చేస్తున్నాను. ఈ రకమయిన అసహానానికి వ్యతిరేకంగా మనం నిలబడి తీరాలి.

ఇక సామాజిక న్యాయం గురించి మనం విన్నాం. డా॥ అంబేద్కర్ చెప్పిన ఓ ముఖ్యమయిన విషయం ఇక్కడ తప్పిపోయింది. ఈ విషయాన్ని నేను అనేక సార్లు ఉటంకించాను. అయినా మళ్ళీ ఉటంకించాల్సి వచ్చింది. ఈసారి పూర్తిపాఠం ఇస్తాను." 1950 , జనవరి 26 – దయచేసి గమనించండి, ఇది రాజ్యంగదినం, గణతంత్రదినం – మనం వైరుధ్యాలతో కూడిన జీవితంలోకి అడుగుపెడుతున్నాం. రాజకీయాలలో మనకు సమానత్వం ఉంటుంది. కాని సామాజిక ఆర్థిక జీవనంలో అసమానత్వం ఉంటుంది. రాజకీయాలలో మనం ఒక వ్యక్తి, ఒక ఓటు, ఒక విలువ అని గుర్తిస్తాం. కాని సామాజిక ఆర్థిక నిర్మాణంలో ఒక వ్యక్తి  ఒక విలువ అన్న దాన్ని ఒప్పుకోము. ఇదే వైరుధ్యం". ఆయన ఇంకా ఇలా అన్నారు. "ఇది మనం నిరంతరం కొనసాగించినట్టయితే

మన రాజకీయ ప్రజాస్వామ్యానికే ముప్పు ఏర్పడుతుంది. వీలయినంత తొందరలో మనం ఈ వైరుధ్యాన్ని అంతం చేయాలి. అలా కాకపోతే ఈ అసమానతను అనుభవిస్తున్నవారు ఈ అసెంబ్లీ ఎంతో కష్టపడి నిర్మించిన రాజకీయ ప్రజాస్వామ్య నిర్మాణాన్ని కూల్చివేస్తారు". ఈ రోజు పరిస్థితి ఏమిటి? వందమంది శతకోటీశ్వరులు ఒకవైపు. వారి ఆస్థుల విలువ నా దేశ స్థూల ఉత్పత్తిలో సగం. మరోవైపు నాదేశంలోని 90% కుటుంబాల ఆదాయం నెలకు పదివేల కన్నా తక్కువని ఈ మధ్యనే వెలువడిన గణాంకాలు తెలుపుతున్నాయి. ఈ వైరుధ్యాన్ని తగ్గిస్తున్నారా? పెంచుతున్నారా! ఈ వైరుధ్యంలోని లోటు ఎలా తగ్గించాలని మనం చర్చిస్తున్నామా? మనం విదేశాలకు వెళ్ళిన ప్రతిసారీ విదేశీయులకు ఒక కొత్త రాయితీ ఇచ్చి వస్తున్నామా? విదేశీ పెట్టుబడులకు 15 విభాగాలు తలుపులు బార్లా తెరవ బడ్డాయి. మన దేశ వ్యాపార పంటలపై స్వేచ్ఛా మార్కెట్ల అంగీకారాలు జరిగిపోయాయి.

వ్యవసాయ సంక్షోభం పెరుగుతున్నది. రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ప్రభుత్వ లెక్కల ప్రకారమే పారిశ్రామిక ఉత్పత్తి సూచిక దాదాపు ఆరుశాతం నుండి మూడు శాతానికి పడిపోయింది. ఉత్పతి ఆరుశాతం నుండి 2.4% నికి పడిపోయింది. పారిశ్రామిక ఉత్పత్తి పడిపోతున్నది. వ్యవసాయసంక్షోభం తీవ్రతరమవుతున్నది. శివ నామ జపం బదులు పప్పుల నామజపం చేయవలసివస్తుంది. కందిపప్పు కిలో రూ. 200 దాటి, కిలో కోడి కన్నా ఖరీదయింది. ఒకనాడు ఇంట్లోని కోడి పప్పుతో సమానమనే నానుడి ఉండేది. ఈరోజు ఇంట్లో పప్పు కోడితో సమానం అనుకోవలసివస్తోంది. ఇప్పుడు ఈ రాజ్యాంగ దినం అర్థం ఏమిటీ?

డా॥అంబేద్కర్ సూచించిన సామాజిక న్యాయ దృక్పథం ఎక్కడ? ఎస్.సి, ఎస్.టి రిజర్వేషన్ల గురించి, వారిపై జరుగుతున్న దాడుల గురించి నేను ప్రస్తావించాను. అసమానతలు రోజు రోజుకూ పెరుగుతున్నాయి. ప్రజల స్థితిగతులు దిగజారుతున్నాయి. ఏమిటీ వైరుధ్యం? మీరు వాస్తవాన్ని చూడండి. మీరు

డా॥ అంబేద్కర్‌కి నివాళి అర్పిస్తున్నారా? ఆధునిక భారతం సామాజిక న్యాయ దృక్పథం అనుసరించే విధానం ఇదేనా? రాజకీయ పార్టీల గురించి మర్చిపోండి. నేనే పార్టీనో మర్చిపోండి. మీరే పార్టీనో మర్చిపోండి. ఒక భారతీయునిగా మనం మాట్లాడే మాటల్లో నిజాయితీ ఉందా? మనం డా॥అంబేద్కర్‌కి గాని ఆ తరానికి – నెహ్రూ, గాంధీ, అబ్దుల్ కలాం ఆజాద్, సర్దార్‌పటేల్, మనకు స్వాతంత్ర్యాన్ని, రాజ్యాంగాన్ని ఇచ్చిన తరానికి న్యాయం చేస్తున్నామా? వాళ్ళు మనం ఏం చేయాలని ఆశించారు? మనం ఏం చేస్తున్నాం? “రాజ్యాంగంపై నమ్మకం లేకపోతే మనం ఇక్కడ ఉండలేం. మళ్లీ ఈ నమ్మకాలను పునరుద్ధాటించడం అంటే ఏమిటీ?

ఫెడరలిజంనే తీసుకుందాం. ఫెడరలిజం గురించి డా॥ అంబేద్కర్ ఏమన్నారు? కేంద్రం, రాష్ట్రాలు సమానంగా ఉండాలన్నారు డా॥అంబేద్కర్. ఆయన ఉపన్యాసాన్ని చదువుతాను. ఈ రాజ్యంగాన్ని కేంద్రీకృతం అని అనడం చాలా కష్టం. మౌలికంగా ఫెడరలిజం మూలసూత్రం ప్రకారం శాసనసభకి, పరిపాలనకి మధ్య అధికార పంపకం కేంద్రం నుండి కాకుండా రాజ్యంగం ద్వారా జరగాలి.”

అదే ఈ రాజ్యంగం నిర్మాణం. ఈ ఫెడరలిజం అమలవుతున్నదా? మీరు ఆర్టికల్ 356 దుర్వినియోగం గురించి మాట్లాడుతున్నామ. ఇది ఒక భాగం మాత్రమే. మా కేరళ ప్రభుత్వమే మొట్టమొదటిసారిగా దీనికి బలయ్యింది. మీలో ఎంత మంది అప్పుడు ఉన్నారో నాకు తెలియదు. 1960లో రెండవసారి దీనికి బలయ్యాము. బెంగాల్లో రెండుసార్లు, 1967, 1969లో మాపై ఈ అస్త్రం ఉపయోగించబడింది.

అయినా కాని, ఇవన్నీ పక్కకుపెట్టి, ఫెడరిలిజం అంటే ఏమిటి? కేవలం సమానత్వం, మాత్రమే కాదు. సమానగౌరవం. అది మనం ఈరోజు ఇవ్వగలుగుతున్నామా? మీరు న్యాయవ్యవస్థ గురించి మాట్లాడుతున్నారు. డా॥ అంబేద్కర్ ఇలా అన్నారు. “కోర్టులు చట్టాల శాఖ్యానాలు మార్చగలవుకాని ఒకదాని స్థానంలో ఇంకోటిపెట్టలేవు”. అంటే కోర్టులు కొత్త వ్యాఖ్యానాలు చేయగలవు. కొత్త వాదనలు చేయగలవు. కొత్త అంశాలు లేవనెత్త గలవు. అంచున ఉన్న

కేసులకు అంచులు కాస్త అటు ఇటు జరపగలవు. కాని హద్దులు దాటలేవు. అధికారాలను పునర్నిర్మించలేవు. ఇప్పుడున్న ఒకరి అధికారాలను ఇంకొకరికి కట్టబెట్టలేవు. శాసనసభ, పరిపాలన, న్యాయవ్యవస్థల అధికారాలు వేరు వేరుగా చేసి అదే సమయంలో ఒకదాన్ని ఇంకొకటి పూరించే విదంగా రూపొందించబడడమే మన రాజ్యంగం ప్రత్యేకత. కాని నాకు ఆందోళన కలిగించే అంశం ఒకటి ఉంది. 1946 – 50 మధ్య కాలంలో ఏం జరిగిందో మీరు గుర్తుకు తెచ్చుకోండి. అప్పుడు అనేక దేశాలు పరాధీనంగా ఉన్నాయి. స్వాతంత్రం కోసం పోరాడడమన్నది, మనం మనదేశంలో చేసినట్టుగా, ఒక విప్లవాత్మక చర్య. మనం పౌరులందరికీ ఓటు హక్కు నిచ్చాం. ఆ దేశాలలో ఇది జరగనేలేదు. యూరప్‌లో జరగలేదు. ఆఖరికి అమెరికాలో కూడా జరగలేదు.

ఒబామా ఇక్కడికి వచ్చారు. మనం అందరం ఎంతో ఉత్తేజితులమయ్యాము. ఇదే కేంద్ర హాలులోని మన పార్లమెంటు పుస్తకంలో ఆయన "అతి పురాతన ప్రజాస్వామ్య దేశం నుండి అతిపెద్ద ప్రజాస్వామ్య దేశానికి అభినందనలు" అంటూ వ్రాసారు. ఆరోజు సాయంత్రం జరిగిన విందులో "మీరు ఇచ్చిన నిర్వచనం తప్పనుకుంటానని" అన్నాను ఆయనతో అందుకాయిన" "ఏం? ఎందుకని? అన్నారు". నేను "మీకు, అంటే అమెరికన్ – ఆఫ్రికనులకు అమెరికాలో ఓటు హక్కు 1962లో వచ్చింది, మీరు పుట్టిన ఒక సంవత్సరం తరువాత అంటే అమెరికన్ ప్రజలందరికి సార్వత్రిక ఓటు హక్కు 1962లో వస్తే మాదేశంలో 1950 లోనే వచ్చింది". ఒక దళితుడైనా, భూస్వామయినా, ముస్లిం అయినా, హిందూ అయినా, 1950 లోనే ఓటు హక్కు వచ్చింది. కాని ఈ రోజు ఏం జరుగుతున్నది. హర్యానాలో 86 శాతం మంది ప్రజలు ఓటు హక్కు, వినియోగించుకునే హక్కు ఎన్నికలలో పాల్గొనే హక్కు కోల్పోయారు. ఇందుకు దారితీసిన పరిస్థితులు అనేకం. అక్కడి రాష్ట్ర ప్రభుత్వం ఓటు వేసేందుకు, ఎన్నికలలో పాల్గొనేందుకు కొన్ని షరతులు విధించింది.

ఇక రాజస్థాన్‌లో విధించిన షరతుల మూలంగా సగానికి పైగా పౌరులు

ఓటు హక్కు వినియోగించుకోలేరు. గుజరాత్‌లో మీకు ఇంట్లో మరుగుదొడ్డి, పక్కా మరుగుదొడ్డి ఉండకపోయినా, మీరు ఓటు వేయలేరు. ఈ మూడు రాష్ట్రాలు పాలించేది బిజెపి. భారత రాజ్యాంగం పౌరుల కిచ్చిన ఒక ముఖ్యమయిన హక్కు, సార్వత్రిక ఓటు హక్కును మీ ప్రభుత్వాలు పాలిస్తున్న మూడు రాష్ట్రాలలో రద్దుచేసి మీరిక్కడికి డా. అంబేద్కర్‌కి నివాళి అర్పించడానికి వచ్చారు.

ఈ సభానాయకుడు ఆసక్తికరంగా జర్మనీ గురించి, ఆదేశ పార్లమెంటు, ధర్డ్‌రెక్ గురించి మాట్లాడారు. సంతోషం. జర్మనీని, ధర్డ్‌రెక్‌ని, వారి నియంతృత్వాన్ని గుర్తుచేసినందుకు ధన్యవాదాలు. 1939లో స్వతంత్ర భారతం ఎలాగుండాలన్న చర్చ జరుగుతున్న సందర్భంలో ఓ పుస్తకం, భావి భారత దేశంపైన, రాజకీయాలపైనా ప్రభావం చూపే పుస్తకం, అదే మాధవ్ సధాసివ గోల్వ్ల్కర్ వ్రాసిన "మనం, మన జాతి నిర్వచనం" అనే పుస్తకం ప్రచురించబడింది. ఆయనను ఆర్. ఎస్. ఎస్ గురువుగా వర్ణిస్తారు. మన సభా నాయకులు ధర్డ్‌రైక్‌ని ఉటంకించారు గాబట్టి ఆ పుస్తకంలో ధర్డ్‌రెక్ గురించి ఆయనన్న మాటలు చెప్పాను." మనం అంటే? హిందీలో స్వరాజ్‌లో, 'స్వ' అంటే ఏమిటి? రాజ్ ఎవరిది? "మనది హిందూ రాష్ట్రం". ఇవి ఆ పుస్తకంలోంచి తీసుకున్న ఆ పుస్తకంలోని అతి ముఖ్యమయిన విషయాలు. జర్మనీ గురించి, హిట్లర్ గురించి మాట్లాడుతున్న సందర్భంలో, 'హిందువలు, హిందువలు మాత్రమే ఈ దేశస్థులు" అన్నారు. ఆ తరువాత ధర్డ్‌రైక్ గురించి చెపుతూ, "ఈ జాతి పవిత్రతను, సంస్కృతిలో విదేశీయులైన జ్యూస్‌ని కలుపుకుని జర్మనీ ప్రపంచాన్ని నివ్వెర పరిచింది." రీచ్ గొప్పతనం ఇక్కడే అత్యధికంగా ఆవిష్కరించబడింది. రకరకాల జాతులు సంస్కృతులు కలిసి ఉండడం ఎంత అసంభవమో మనకు జర్మనీ యే సూచించింది. ఇది మనకు మంచి పాఠం......" దయచేసి అర్థం చేసుకొండి.

హిందూ రాష్ట్రం అంటే ఇదే. అంబేద్కర్‌కి నివాళి అర్పించాలని మీరనుకుంటే ఆయన ఉపన్యాసం లోని జాతి గురించి ఆయన ఏమన్నారో గుర్తుచేసుకోండి. సమానత్వం లేకుండా స్వేచ్ఛలేదు. సౌభ్రాతృత్వం లేకుండా

స్వేచ్ఛా సమానత్వాలు లేవు. సమానత్వం సౌభ్రాతృత్వం – సౌభ్రాతృత్వం అంటే సద్ భావన – లేకుండా స్వేచ్ఛలేదు". మీరు భారత దేశ స్వేచ్ఛను గురించి గనక సంబరాలు జరుపుకుంటుంటే సౌభ్రాతృత్వం సమానత్వం అనే దాని రెండు పోరాటాలపై రాజీపడే ప్రశ్నాలేదు. ఇప్పుడు పెరుగుతున్న అసహనం ఈ సౌభ్రాతృత్వం సమానత్వాన్నే ప్రశ్నిస్తున్నది.

చివరిగా డా॥ రాజేంద్రప్రసాద్‌ను ఉటంకిస్తాను. ముసాయిదాపై సంతకం చేస్తూ నాటి దేశాధ్యక్షుడు ఈ మాటలన్నారు. ఆయన అప్పటికింగా దేశాధ్యక్షుడుగా ప్రమాణం చేయలేదు. ఆయన దేశాధ్యక్షుడయింది జనవరి 26వ తేదిన గవర్నర్ జనరల్, డా॥ రాజగోపాలాచారి, దేశాధ్యక్షునిగా డా॥ రాజేంద్రప్రసాద్‌చే ప్రమాణం చేయించలేకపోయారు. ఎందుకంటే ఆయనను నియమించింది బ్రిటిష్ ప్రభుత్వం. అందువలన ఛీఫ్ జస్టిస్‌ను ఈ కేంద్రహాలులోకి పిలిపించి ఆయనచే ప్రమాణం చేయించారు. ఆ తరువాతే డా॥ రాజేంద్రప్రసాద్ మధ్యంతర ప్రభుత్వం చేత ప్రమాణం చేయించారు. రాజ్యాంగానికి కొత్తగా ఎన్నికలు కాల పరిమితికి ముందే జరగాలని నిర్దేశించింది. ఈరోజు సర్దార్ పటేల్ ను ప్రప్రధమ ప్రధానమంత్రిని కాకుండా అడ్డుకున్నారని ప్రచారం జరుగుతున్నది. కాని పాపం సర్దార్‌పటేల్ 1950లో కన్ను మూసారు. మొట్టమొదట మనదేశ ఎన్నికలు 1952లో జరిగాయి.

మన రాజ్యాంగాన్ని ఆమోదించిన సందర్భంలో డా॥ రాజేంద్రప్రసాద్ ఇలా అన్నారు. రాజ్యాంగం ఒక యంత్రం లాంటిది. దీనికి జీవం లేదు. దీనికి జీవం వచ్చేది దీనిని నియంత్రించే వారి వలనే. ఈ రోజు అన్నిటి కన్నా మించి భారతదేశానికి ఈదేశం పట్ల శ్రద్ధ గలిగిన నిజాయితీ పరులు కావాలి."

డా॥రాజేంద్రప్రసాద్ గారు 1949, నవంబరు 26వ తేదీ ఇలా అన్నారు. మన జీవన తత్వంలో అనేక విచ్ఛిన్నకర అంశాలు ఉన్నాయి. "సాంప్రదాయాలలో బేధాలున్నాయి. కులాలలో తేడాలున్నాయి. ప్రాంతీయ విబేధాలున్నాయి. ఇటువంటివే ఎన్నో బేధాలున్నాయి. తమ ప్రాంత, తమ గ్రూపు కోసం కాక మొత్తం దేశం సౌభాగ్యాన్ని కాంక్షించే బలమైన వ్యక్తిత్వంగల, ముందు చూపుగలిగిన,

నిస్వార్థంగా పనిచేసే వారుకావాలి. ఇటువంటి వ్యక్తులను మనదేశం పుష్కలంగా అందిస్తుందని ఆశిద్దాం".

ఇటువంటి వ్యక్తులను మనం పుష్కలంగా తయారు చేయగలిగామా? మీరు నిజంగా పునరుద్ధాటించాలనుకుంటే, డా॥ అంబేద్కర్‌కి నివాళులు అర్పించాలనుకుంటే ఈ విషయాన్ని ఆలోచించి సరిచేసుకోవలసిన సమయాలు ఇవే అని నేను అనుకుంటున్నాను.

✶

# హేతుబద్ధ ప్రజాస్వామ్య భారతం దిశగా

## *లోక్‌సభలో మహమ్మద్ సలీం ప్రసంగం*

ఈ అంశం ఈ సభలో గౌరవనీయమైన విధంగా చర్చించుతున్నందుకు కరుణాకర్ గారికి మీకు (స్పీకరు) ధన్యవాదాలు తెలుపుతున్నాను. హోం మంత్రి గారు ఇప్పుడు ఏదైతే చెప్పారో దానిని మన దేశానికంతకు తెలియజేయాలనుకుంటున్నాం. ఈ సభలో మనం అసహనంగా ఉంటే దేశాన్ని సహనంతో ఉండమని అడగజాలం. కరుణాకరన్ గారి బదులు మాట్లాడటానికి మీ అనుమతి కోరి వున్నాను. ప్రస్తుతం దేశంలో ఆవిష్కృతమవుతున్న అసహన వాతావరణం నేను విశదీకరించదలుచు కోవటం లేదు. గత కొన్ని నెలలుగా దేశంలో జరిగిన ఒకే తరహా ఘటనలు 'చెదురు మదురు'గా అని కొందరు అభివర్ణిస్తున్నారు. నేను దాన్ని తిరస్కరిస్తున్నాను. ధరల పెరుగుదల, ఇతర అంశాలు సభ ముందుండగా మనమెందుకు ఈ అంశాన్ని చర్చిస్తున్నాం? ఎందుకంటే ఈ సభ కాని, మీరు (స్పీకరు) కానీ ఈ ఘటనలు చెదురు మదురువి కావని గుర్తించటం వలననే. ఈ అంశం బయటకు కనిపించే కంటే చాలా తీవ్రమైంది. ఆందోళన కలిగించేది. దీన్ని వివరించటానికి అసహనం అనే పదం సరిపోదు. దేశంలో సహనం లేదని కాదు. ఆధిక్యత వాద దౌర్జన్యం దేశంలో విస్ఫోటన పరిస్థితికి దారితీస్తున్నది. అందువలననే ఈ అంశం రాజకీయ చర్చ కోసం గాక దీని ప్రకంపనలు సాంఘిక, విద్యా విషయిక, సాంస్కృతిక, విజ్ఞాన రంగాల్లో కనిపిస్తాయి.

ఈ దేశాన్ని నిర్మించటానికి తమ శరీరం మనస్సులను అంకితం చేసిన వారందరూ వ్యాపారస్తులతో సహా, సంక్షోభ పరిస్థితులలో వాళ్ళ అభిప్రాయాలను తెలియజేయటానికి ప్రయత్నించారు. ఈ రోజు అసహనం ప్రాధాన్యత సంతరించుకుంది. ప్రజాస్వామ్య మంటేనే పరస్పర విరుద్ధ అభిప్రాయాలు, వాదనలు, చర్చలు, అనంగీకార ప్రకటనల సారాంశం. కొన్ని చర్యలను మనం అంగీకరించకపోవటం ప్రజాస్వామ్యంలో మన హక్కు. మన గౌరవనీయులైన మంత్రిగారు చెపుతున్నారు ఇది తయారుచేయబడిన ప్రభుత్వ వ్యతిరేక అభిప్రాయమని, 'తయారు చేయబడినది' అని ఎవరిని అవమానపరచాలని ప్రయత్నిస్తున్నారు. భారతరత్న పురస్కార గ్రహీత, శాస్త్రవేత్త సిఎన్ఆర్ రావు, పి.ఎం. భార్గవ, నారాయణ మూర్తి ఒకరి తరువాత ఒకరితో ఈ జాబితా పెరుగుతోంది. ఇదంతా ఒక్క రోజులో జరిగింది కాదు. మనం ఏమి చెపుతున్నాం? 'మీరు దేశాన్ని అవమాన పరుస్తున్నారని' 'మీరు దేశాన్ని అసహనంతో ఉందని' అంటున్నారని తప్పుడు అభిప్రాయాన్ని రుద్దటానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. దీని అర్థమేమిటంటే మన సాంప్రదాయం సంస్కృతి, పౌరసత్వం, నాగరికత మనకు సహనం నేర్పుతున్నాయి. ఇప్పుడు దాని నుండి దూరమవుతున్నాం. మనం చాలా వేగంగా వ్యతిరేక దిశలో పయనిస్తున్నాం. అన్ని దిశల నుండి సూచనలివ్వటానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఇప్పుడు మనం బి.ఆర్. అంబేద్కర్ 125వ జయంతి సందర్భంగా రాజ్యాంగంపై చర్చ జరిపాం. నేను మళ్ళీ విషయంలోకి వెళ్ళదలచుకోలేదు. మన రాజ్యాంగం ఏనుగుపైన ఊరేగించటానికి కాదు. మనం ఏ దిశలో వెళ్ళాలో సూచించే దిక్సూచి. మన రాజ్యాంగం ప్రతి పౌరునకు భావ ప్రకటనా స్వేచ్ఛ నిచ్చింది.

మనది ఫాసిస్టు దేశం కాదు. ఇది ప్రజాస్వామ్యం. రాజ్యాంగంపై చర్చలో మనం చాలా ఉపన్యాసాలు విన్నాం. రాజ్యాంగం రచించటానికి చాలా తెలివిగలవాళ్ళు సహకరించారు. కాని వాళ్ళు రాజ్యాంగ సభలో పుస్తకం వ్రాయలేదు. కాని మన నాగరికత పునాదుల గురించి రాసారు. 200 సంవత్సరాల స్వాతంత్ర్య పోరాటం తర్వాత మనకు రాజ్యాంగం వచ్చింది. ప్రధానమంత్రి కానీ, హోం మంత్రి కానీ తమ ప్రసంగంలో స్వాభావికంగా మతాతీత స్వాతంత్ర్య పోరాటం

గురించి  మాటమాత్రంగానైనా స్మరించక పోవడాన్ని చూసి మేం చింతిస్తున్నాం.

కొంతమంది ఇలాంటిది ముందు జరగలేదా అని అంటున్నారు . 1984లో గాని, 1977లో గాని జరగలేదా అని ప్రశ్నిస్తున్నారు. మనకు ఒక కథ ఉంది. తోడేలు మేకపిల్లతో  పారుతున్న నీళ్ళు ఎంగిలి చేస్తున్నావు అని, అంతలోనే నీవు కాక పోతే నీ తాత చేసాడు అనింది. అలా ఉంది.

అద్వాని గారు ఇక్కడే ఉన్నారు. సుధీంద్ర కులకర్ణి కూడా.  ఈయన పేరెందుకంటే ఈయన ఒకప్పటి బిజెపి జాతీయ కమిటీ సభ్యులు. ఇలాంటి వారు ఇంకెందరో. వాళ్ళు ఈ సభలో సభ్యులు కారు. వీళ్ళు లోపలి నుండి హెచ్చరికలు చేసారు. నేను హెచ్చరికలు గురించి మాట్లాడుతున్నాను. దురదృష్టం ఏమిటంటే ఎవరైతే గొప్ప వక్తో, ఈ ప్రభుత్వమే కాదు, ఈ దేశానికే నాయకునిగా ఎవరినైతే ప్రజలు పెద్ద ఆశలతో ఎన్నుకున్నారో ఆయన ఈ విషయంలో స్పందించనే లేదు. ప్రపంచంలో మన దేశాన్ని గౌరవనీయమైన స్థానంలోకి ఈయన తీసుకు వెళ్తారని ఆశించాం. అభివృద్ధి ప్రధానమైన అంశంగా ప్రజలందరినీ ఈ దిశగా నడిపిస్తారని. మీరు గుర్తు చేసుకోండి. పూనేలో మొహిసిన్, సాదిక్, షేక్ అనే సాంకేతిక నిపుణులు చంపబడినప్పుడు ప్రజలు ఎదురు చూసారు. ఒక ట్వీట్ కోసం. ట్వీట్‌లు పుట్టిన రోజు సందర్భంగా సూట్లు, కుర్తాల మీద వస్తున్నప్పుడు ఈ హత్య మీద కూడా రావాలి కదా? సరే, ఇవి ఒకటి రెండు సంఘటనలు కాదు. దాద్రి సంఘటన జరిగింది. ఎం.ఎం. కల్బుర్గి హత్య, గోవింద్ పన్సారే హత్య. దానికి ముందు నరేంద్ర దభోల్కర్ కాల్చివేత. మనం ఎందుకు ఈ చర్చ పెడుతున్నాం. మనకు హేతుబద్ధ భారతం కావాలి. ఇది ఒక రోజులో జరిగేది కాదు. నాగరికత ఒక రోజులో నిర్మించబడదు. ప్రభుత్వాలు వస్తాయి పోతాయి. మనం శాశ్వతం కాదు. గతంలో ఎన్‌డిఎ అధికారంలో వుండగా మేము రాయబద్ధ ఎజెండా గురించి మాట్లాడితే ప్రజలు అడిగారు. రాయబద్ధ ఎజెండా ఏమిటి? ఇప్పుడు అది రాయబడి లేదు. ప్రతిదీ బహిరంగ పరచబడ్డది. ప్రతిదీ కనిపిస్తున్నది. మేము ప్రభుత్వం నుండి పారదర్శకత, నల్లధనం వెనక్కి తేవడం; అవినీతి అంతాన్ని డిమాండ్ చేశాం. ఈ దుష్టశక్తులు ఎలా బయటపడుతున్నాయి? మొదట వాళు ళ్ళ అక్కడక్కడా జరిగిన ఘటనలు అన్నారు. తరువాత దుష్టశక్తులు అన్నారు. ఎవరీ

దుష్టశక్తులు ఈ సభ సభ్యులా, మంత్రి వర్గ సభ్యులా? దళితుల పిల్లల హత్య జరిగితే విచారణ వుంటుంది. ప్రశ్న ఏమిటంటే ఏ సంస్కృతిలో ముస్లింల, దళితుల సమస్యలు కుక్కలతో పోల్చబడతాయి? ఇది మానవత్వానికే ధిక్కరణ. ఇది మత సంబంధ విషయం కాదు. అర్థం చేసుకొనే వాళ్ళకు చిన్న సూచన చాలు. మనం కూడా అలాంటి మంత్రులను సహించాలి. భరించాలి. ప్రశ్న ఏమిటంటే అంచులకు నెట్టబడిన, పేదలను, దళితులను, ఆదివాసీలను, వెనుకబడిన వారిని, అశక్తులను ప్రధాన స్రవంతిలోనికి తీసుకురావటం ఎలా? ఈ తరగతులను ప్రధాన స్రవంతి లోనికి తీసుకురమ్మని మన రాజ్యాంగం మనల్ని ఆదేశించింది. ఈ అంచులు' ఎక్కడి నుండి వచ్చాయి? ఇవి ఇక ఎంత మాత్రం కావు. ఒక ఇరుసులా దుష్టశక్తులు పనిచేస్తున్నట్లు, వ్యాపార ప్రతిపాదనల్లో జరిగే విధంగానే రాజకీయంలో కూడా జరుగుతున్నాయి. మధ్య చక్రం పనిలో ఉంటే ఇరుసు నిశ్శబ్దంగా ఉంటుంది. చుట్టూ పుల్లలు గిరగిరా తిరుగుతూ తమ పనిచేసుకు పోతుంటాయి. దేశానికి ఏ సందేశం పంపిస్తున్నారు? ఈ సభలో రవీంద్రనాథ్ టాగూర్ పేరును ప్రస్తావిస్తుంటారు. నేను బెంగాల్ నుండి వచ్చాను. ఆయన అన్నట్టు అన్యాయం చేసే వాళ్ళూ, దాన్ని భరించేవాళ్లూ సమానమైన నేరస్తులే. ఎవరైతే దీన్ని సహించ లేరో వాళ్ళు రచయితలు కావచ్చు. కవులు కావచ్చు. వాళ్ళు తమ అవార్డులను జీవిత సాఫల్యాలను తిరిగి ఇస్తుంటే, మనం సామాజిక మాధ్యమాలలోనూ, వార్తా పత్రికలలోనూ పత్రికా గోష్టులలోనూ ఆక్షేపిస్తున్నాం. ఈ విధంగా రాజుల, చక్రవర్తుల కాలంలోనూ ప్రజాస్వామ్యం లేనప్పుడు జరిగింది. ప్రతి ఒక్కరూ విదూషకులు గాని ముఖస్తుతి పరులు కాని కాదు. టైమ్‌స్క్వేర్ పిలుపును మీరు వినగలరు. కాని భారతదేశం లోపల ఏమి జరుగుతున్నదీ మీకు అక్కర లేదు. ఇక్కడి కేకల్ని మీరు వినరు. వర్తమాన విషయాలు ఇక్కడి వినటం చాలా అవసరం. దీనికోసం మనం చెవులను భూమికి తాకించనవసరం లేదు. మనం బయటకు పంపే సందేశాల నుండి మనకు వచ్చే సందేశాలను గ్రహించవచ్చు. వార్తా ప్రసరణ ఒక వైపు నుండి అయితే సమస్యలు రావచ్చు. మనకి 'మన్ కీ బాత్', 'ధన్ కీ బాత్', 'తన్ కీ బాత్' వున్నాయి. కాని భారత హృదయం ఏమంటున్నదో బయటకు రావటం లేదు.

దానికోసం మనకు బీహార్  ఎన్నికల ఫలితాలు కావాలి. కాని మనమిక్కడ సమావేశమయింది దీన్ని చర్చించటానికి కాదు కదా? అన్న ప్రశ్న కాదు. ప్రశ్న ఏమిటంటే పప్పుల ధర కేజికి 200 ఎలా అయింది? ఉల్లిపాయలు కిలోకి 80 ఎందుకు? ఎందుకంటే అధికారానికి దగ్గరగా వున్న వ్యాపారి వీటిని దాచి ధరలు పెంచి కోట్లాది రూపాయలు లాభం సంపాదించటానికా? ఎవరింటిలో ఏమి వండుతున్నారన్నది ప్రశ్న కాదు. అది ఆవా లేక మేకా అని కాదు. ప్రభుత్వం, రాజకీయాలు, రాజకీయ పార్టీలు, సాంస్కృతిక సంస్థల బాధ్యత ఏమిటంటే చేపలు వండుతున్నారా లేదా, అవి ఏ రకమైన చేపలు అని వెదకటం కాదు. ప్రశ్న ఏమిటంటే ఎవరు వంట చేయలేకపోతున్నారు? ఎవరికి సరిపడా ఆహారం లేదు? ప్రభుత్వం, రాజకీయ పార్టీలు చూడాల్సిన విషయమిది. మనం అంశాన్ని ప్రక్కదారి పట్టిస్తున్నాం. ఆహార భద్రత అన్నది ప్రశ్న. దానితో పేదలు రెండు పూటలా తినగలరు. నిరుద్యోగులకు పని దొరుకుతుంది. ద్రవ్యోల్బణం తగ్గుతుంది. పౌష్టికాహార లోపం తగ్గుదల, ఈ లోపం వున్న పిల్లలకు పౌష్టికాహార లభ్యత కలుగుతుంది. దీనికి బదులుగా ఆక్‌లాక్ పవిత్రమైన బలిపశువైనాడు. ఆయన కొడుకు భారత వాయుసేనలో వుండి దేశసేవ  చేస్తున్నారు. మనం సిగ్గుపడాలి.

అయినా సరే మీడియా వార్తలు వక్రీకరణలు ఎలా ఉన్నా అక్‌లాక్ కొడుకు సర్తాజ్ మాత్రం ప్రపంచమంతటిలోనూ భారతదేశం గొప్పది అన్నాడు. అది ఆయాన ఔదార్యం. భారతదేశ ఔదార్యం కూడా. ఒక ఎన్నికల ఫలితాలు దానిని మార్చలేవు. ప్రభుత్వాల మాటలు దీనిని మార్చలేవు. ఇది శతాబ్దాల పురాతనమైనది.

అరుణ్‌శౌరిగారు ఒక ఇంటర్వ్యూలో చెప్పారు. అతను మన మాజీ మంత్రి. వాజ్‌పేయి నేతృత్వంలోని ఎన్‌డిఎ ప్రభుత్వంలో ఆయన మంత్రి. ఆయన చెప్పింది నేను మళ్ళీ చెప్పను. హబిబ్‌జావిద్ గారి కవిత్వంలోని రెండు పంక్తులు 'మీ ముందు 'సింహాసనం' ఆక్రమించినాయన  కూడా తాను దేవుడినేనని భ్రమపడ్డాడు'. నేను చర్చ కోరుతున్నాను. మా ప్రజలు చర్చ కావాలంటున్నారు. లోక్‌సభలో  11.6.2014న ప్రధాన మంత్రి ప్రసంగం. అప్పటికి ఆయన

ప్రధానమంత్రి అప్పుడే అయ్యారు. “1200 సంవత్సరాల బానిస మనస్తత్వం మనల్ని ఇబ్బంది పెడుతుంది. పెద్ద స్థాయి కలిగిన మనిషిని కలిసినప్పుడు మాట్లాడడానికి ధైర్యం చాలడం లేదు. 200 సంవత్సరాలు భారత ఆదివాసీలు చాపేకరుసోదరుల నుండి భగత్‌సింగు, అక్షఫకుల్లాఖాన్, చంద్రశేఖర్ అజాద్, బుదీరాంబోస్, కన్వయలాక్ వరకు. వారు ఉరికంబాల్ని కౌగిలించుకున్నారు. కాని వారు ఇంగ్లీషు వాళ్ల కళ్ళల్లోకి చూసి మాట్లాడారు. వాళ్లు ఎప్పుడు తల వంచుకోలేదు. వాళ్ళు మనకు గర్వకారణం. ఎందరో అల్లూరి సీతారామరాజు లాంటి వాళ్ళు, దేశంలోని అన్ని ప్రాంతాల్లోనూ, మణిపూర్ నుండి కేరళ వరకు వున్నారు. కబీర్ కవిత వినండి” గత కొన్ని నెలలుగా దేశంలో ఏమి జరుగుతుందో నేను వివరించడం లేదు. వాస్తవం మన ముందు వుంది. మీ నాయకులు అంగీకరిస్తున్నారు. 1984లో సిక్కుల కేమయింది? దేశం సహించిందా? ప్రభుత్వంలో మన్మోహన్‌సింగ్ ప్రధానిగా వుండగా నానావతి కమీషన్ రిపోర్టు వచ్చింది. మనం చట్టాల అమలు, కమిటీ సిఫార్సుల అమలు గురించి చర్చించాం అవునా?

ఇప్పుడు ఎవరైనా తప్పు చేసి, పాత వాళ్ళు కూడా తప్పులు చేశారు. అంటే, తప్పుల పరంపర కొనసాగవలసినదేనా? ఎక్కడో ఒకచోట ఇది ఆగాలి. తప్పు ఎవరు చేసినా తప్పే. మేము పాఠశాలలో వుండగా తరచుగా కవిత్వం చదివేవాళ్లం. ‘మీ విశ్వాసం స్థిరంగా వుంచండి. మీరు చేసే పని ధైర్యంగా చేయండి. అప్పుడు మీకు భయం వుండదు. మీరు తల ఎత్తుకుని వుండొచ్చు. ఎక్కడైతే తల ఎత్తుకొని వుంటారో అక్కడ మనసు భయం లేకుండా వుంటుంది’ అని. కాని ఈ రోజు ఏమైంది? ఈ మార్పు ఎందుకు జరిగింది? మనం ఏమి వింటున్నాం? ఇప్పుడు దాని వ్యతిరేకమైనది చెప్పుతున్నారు. ఇది మన దేశ గౌరవాన్ని తగ్గిస్తుంది. మనం తలెత్తుకొని తిరగలేం. ఇదేకదా మన ప్రధానమంత్రి చెప్పింది? గత 1200 సంవత్సరాలుగా మనం తలదించుకునే వున్నామని.

జైనులు మాంసంపై నిషేధం విధించమని అడిగినప్పుడు సుప్రీంకోర్టు న్యాయమూర్తులు టి.ఎస్. ఠాగూర్ మరియు జోసఫ్ మేరియన్ ఏమన్నారు? ఇది న్యాయస్థానానికి రావలసిన అంశంకాదు. కొందరి ఆహారపు అలవాట్లను న్యాయస్థానంలో మీరు వివాద అంశంగా తేలేరు. ప్రతి ఒక్కరు వాళ్ల మతాన్ని

ఆచరిస్తారు. మన ప్రధాని కూడా అదే చెప్పారు. ఎవరి మతాన్ని వారు ఆనుకరించే స్వేచ్ఛను అందరికీ మన రాజ్యాంగం ప్రసాదించింది. మనకు మతం పట్ల లోక్‌సభలో విరోధం లేదు. ప్రతి ఒక్కరికి ఆ హక్కు ఉంది. మీరు ఒక దానికి వ్యతిరేకంగా ఇంకొకటి వుంచదలిస్తే మొత్తం ప్రపంచాన్ని చూడండి. అది హిందూయిజం కావచ్చు. ఇస్లాం మతం కావచ్చు. సిక్కుమతం కావచ్చు లేదా క్రైస్తవ మతం కావచ్చు. (మీరు అనుకుంటున్నారేమో!) మనం చాలాకాలంగా సహనంగా వుంటున్నాం అని. చాలా విషయాలు భరించాం. ఇంక మనం భరించనక్కరలేదు. కాబట్టి మన సహనం మృదువు నుండి కఠినంగా మార్చాలని మీరు ప్రయత్నిస్తున్నారు. మౌలికమైన ప్రశ్న ఏమిటి? ఆఫ్ఘనిస్తాన్‌లో ఏమైంది? అక్కడ ఇస్లాం ఉంది. అది సహనంగా వుండింది. తాలిబాన్లు, ముజావహీదీన్లు వచ్చి ఇస్లాం సహాసంగా వుంది ఇది పనిచెయ్యదు అన్నారు. మన వైఖరి కాఠిన్యం చెయ్యాలన్నారు. మొత్తం ప్రపంచమే మారిందన్నారు. గాంధార శిల్పశైలికి ప్రతీకలుగా వున్న బామియన్ బుద్ధుల్ని, విగ్రహాల్ని నాశనం చేశారు. అది ఆఫ్ఘనిస్తాన్‌కు సహకరించిందా? ఇస్లాంకు ఉపయోగపడిందా? మతానికి లాభించిందా? ఈ రోజు ఏమైంది; ఐఎస్ఐఎస్ బలపడింది. ప్రపంచంలో ఎవరైనా మతాన్ని వుపయోగించి తప్పు చెయ్యాలనుకుంటే ఆ నేరాన్ని ప్రోత్సహించిన వాడిని కూడా అది దహిస్తుంది. మీరు ఇప్పుడు ఇది ధర్మపాలనకాదు (ధర్మ నిరపేక్షత) ఇది విభాగామ పాలన (పంథ్ నిరపేక్షత) అని ఈ సభలో చెప్పారు.

ప్రధానమంత్రి 27 నవంబరు శుక్రవారం సభనుద్దేశించి మాట్లాడుతూ ప్రపంచ లోని ప్రధాన 12 మతాలు మనదేశంలోనూ వున్నాయన్నారు. ఇది మంచి విషయమే. అప్పుడు అది ధర్మం, అది మతం. కాని మేము రాజ్యాన్ని, రాజకీయాన్ని మతం నుండి విడదీయమన్నప్పుడు మీరు ఇది విభాగాలు (సెక్ట్) అంటున్నారు. వేర్వేరు నమ్మకాలున్నాయి అని రాజ్‌నాథ్ గారే చెప్పారు. ముస్లింలలో 72 విభాగాలున్నాయని, రాజ్యం వీటి నుండి విడగొట్టుకోవాలి. ఇది తప్పు. మనం ఈ తప్పును సరిచేయాలి. మనం చర్చిస్తున్న అసమానత గురించి మాట్లాడుతున్నాను. ప్రాధమికమైన ఆలోచనే తప్పు. నేనేమంటున్నానంటే వాళ్లు మతాన్ని కులాన్ని ఉపయోగిస్తున్నారు. నేను లౌకికవాదిగా చెప్తున్నాను. బంగ్లాదేశ్‌లో ఏమి జరుగుతుందో చూడండి. ఇక్కడ ఎం.ఎం. కల్బుర్గి హత్యగావించబడ్డాడు. గోవింద పన్సారే

హత్యగావించబడ్డాడు. నేను హేతుబద్ధంగా ఆలోచన చేయమంటున్నాను. అది హిందూ లేక ముస్లిం అన్నది కాదు. కొన్ని దేశాల్లో 100 శాతం ప్రజలు ఒక మతానికి చెందినప్పటికి అక్కడ హేతువాదులు, లిబరల్ ఆలోచనాపరులు, శాస్త్రీయ ఆలోచనపరులు, చాంధసులతోనూ, ప్రగతి నిరోధకులతోనూ పోరాడవలసి వస్తోంది. సమస్యలు సృష్టించటానికి ఒకే మతస్థులు దేశమంతటా వుండవలసిన అవసరం లేదు. వెనుకబాటు ఆలోచనలు వున్న వాళ్లు దేశాన్ని వెనక్కినడుపుతారు. ఈ దేశ ప్రజలు వాళ్లకు ఆ అవకాశం ఇవ్వరు. విజ్ఞానం అంటే విశేషజ్ఞానం; అలాగే బీహార్ అంటే 'విశేషహార్' అంటే గుర్తుండే పరాజయం. ఈ అపజయం తరువాత అయినా అర్థం చూసుకోవటానికి ప్రయత్నించండి. (శతృఘ్నసిన్హాగారు అర్థం చేసుకున్నారు. అందువలనే నవ్వుతు ఉండగలుగుతున్నారు.) మన సంస్కృతిఈ రూపం రావడానికి వేల సంవత్సరాలు పట్టింది. సాంస్కృతిక శాఖామంత్రి ఈ సంస్కృతిని మార్చలేరు. మీరు ఏపిజె కలాం గురించి చాలా మాట్లాడుతారు. కలాంగారి బంగళాను సాంస్కృతిక శాఖామంత్రికి ఇచ్చారు. దీనికి బదులుగా ఆయన ఆలోచనలను మంత్రిగారికి బోధించండి. సాంస్కృతిక శాఖామంత్రీ, సంస్కృతి అంటే ఏమిటి? ఇదంతా ఎందుకు జరుగుతుందో మీరు ఇప్పుడు అర్థం చేసుకోండి. ఇది (పార్లమెంటు) ప్రజాస్వామ్యానికి ఆలయం వంటిది. ఆలయాల్లో ప్రజలు రోజు పూజలు చేస్తారు. ఆలయ ప్రతిష్ఠ జరిగిన ఒక్కరోజే కాదు. ప్రజాస్వామ్యం మనకు ఇది బోధిస్తుంది. సాతంత్ర్యం పోరాటం మనకు మిశ్రమ సంస్కృతిని అందజేసింది. ఇది మిశ్రమ సంస్కృతి. ఇది సముద్రం లాంటిది. అందులో మీరు గంగానది, యమున, నర్మద, గోదావరి, కావేరి, బ్రహ్మపుత్ర అని వేర్వేరు ప్రవాహాలను కనుక్కోలేదు. అలా కనుక్కోవాలంటే మీరు పిచ్చివాళ్లవుతారు. ఈ దేశంలో ఒకే ప్రవాహం వుంది. ఈ మిశ్రమ సంస్కృతి గాయపడుతోంది. స్వాతంత్రపోరాటంలో పాల్గొన్న వారు ఈశాన్యం నుండి పడమర వరకు ఉత్తరం నుండి దక్షిణం వరకు ఉన్న ప్రవాహాలను కలపటానికి ప్రయత్నించారు.

అప్పుడు ఈ ప్రయత్నంలో పాల్గొనని వారు దానిని బద్దలుకొట్టాలని చూస్తున్నారు ఇది చాలా స్పష్టంగా వుంది. ఈ రోజు చాలామంది స్వామీజీలు

వున్నారు. స్వామి వివేకానంద దేశమంతా తిరిగి భారతమాత ఆత్మ అర్థం చేసుకోవటానికి ప్రయత్నించాడు. మీరు ఎవరినైతే కుక్కలని పిలుస్తున్నారో వాళ్లు మనుషులు. వాళ్ళు భారతీయులు. వాళ్లకు హక్కులున్నాయి. ఆ దళితులను కూడా మనతో తీసుకువెళ్ళాలి. ప్రతి ఒక్కరు కలిసి మెలిసి బ్రతకాలని మీరు మానవజాతినుద్దేశించి చెప్పారు. దీనికోసం మనం వారధి నిర్మించాలి. కొందరు వారధి నిర్మిస్తే కొందరు ధ్వంసం చేస్తారు. దీన్ని మనం ఇక్కడ చర్చిస్తే గొడవలవుతున్నాయి. ఈ రోజు గ్రామాల్లో రోడ్లమీద, రైల్వే స్టేషన్లులో, అంగళ్ళలో ఏమి జరుగుతోంది. జనం విభజింపబడుతున్నారు. మనుషుల మెదళ్ళు విషపూరితం కావించబడుతున్నాయి. వాళ్లు ముస్లింలైనా, క్రిష్టియన్లు అయినా పెద్ద సంఖ్యలో వున్నారు. వాళ్లను మనం ఎక్కడకు పంపించగలం? ప్రతి ఒక్కరినీ పాకిస్థాన్ పంపించలేం. అలా పంపించే పనైతే వాళ్ళు 1947లోనే వెళ్ళి వుండేవాళ్ళు. మేము దీన్ని తిరస్కరించాం. మా పూర్వీకులు తిరస్కరించారు. ఈ నేల మన మాతృభూమి. ఈ తోటను మనం నీళ్ళు పోసి పెంచాం. మీరిప్పుడంటున్నారు మీరు ఫలానాది తింటే పాకిస్థాన్ వెళ్ళాల్సిందని. మేమేమైనా అంటే పాకిస్థాన్ వెళ్ళాల్సిందని అంటున్నారు. మనం నారాయణమూర్తిగారిని, రఘురాం రాజన్‌ను, షారూక్‌ఖాన్‌ను, అమీర్‌ఖాన్‌ను ఎక్కడికి పంపిస్తాం. మీరు కాశ్మీరీ పండితులకు ఏమిచ్చారు? మీరు జమ్ముకాశ్మీర్‌లో ముఫ్తీ మహమ్మద్ సయీద్‌గారితో ప్రభుత్వం ఏర్పరచారు. మీరు వాళ్ళకు కూడా ద్రోహం చేసారు. మీరు ప్రజలను విడదీస్తారు అధికారం కోసం మళ్ళీ కలుపుతారు.

మాకు ప్రజలను వాళ్ళ హృదయాలను విభజించటం ఇష్టం లేదు.

హిందువుల పేరుతో, ముస్లింల పేరుతో పోరాటాలను ప్రోత్సహించకండి. మీరు పోరాటమే చెయ్యదలచుకొంటే, పేదరికం, నిరుద్యోగం, వెనుకబాటుతనం, మహిళలపై జరిగే అత్యాచారాలపై పోరాడండి. మీకు ధైర్యం వుంటే భారత దేశం ఎదుర్కొంటున్న పెద్ద సవాళ్ళను ఎదుర్కోవటానికి పోరాటం ప్రారంభించండి. అప్పుడు మనమంతా ఆ పోరాటంలో ఏకమవుదాం. ప్రజలను విడదీయటం ద్వారా మీరు ఎవరి ప్రయోజనాలు కాపాడుతున్నారు? మన్మోహన్‌సింగ్ ప్రధానిగా వున్నప్పుడు విదేశీ పర్యటనలో భారతదేశం మనది అని గర్వంగా చెప్పారు. అప్పుడు ఐఎస్ఐఎస్

లేదు. ఆల్‌ఖైదా వుంది. భారతీయ యువకులెవరూ అందులో లేరు. అది మనకు గర్వకారణం. ఈరోజు ప్రధాని విదేశాలకు వెళ్తే ఏమి చెప్పగలరు? ఎవరు అందులోకి వెళ్ళినా తప్పే. కాని కొన్ని దేశాలు వాళ్లను ఆల్‌ఖైదా వైపు లాగటానికి పథకాలు రచిస్తున్నాయి. మన సరిహద్దు అవతల అలాంటి కొన్ని పథకాల ఏజెంట్లు వున్నారు. వాళ్ల పని సులువయ్యేలా మన యువకులు వాళ్ళ శిబిరాల్లోకి వెళ్ళేలా మీరు ఏమీ చెయొద్దు. పదిలక్షల బలగాలు వున్నా కాశ్మీరులో మనం తీవ్రవాదాన్ని ఆపలేకపోతున్నాం– మళ్లీ పంజాబ్ మండుతోంది. హిందువులా, ముస్లింలా అన్నది ప్రశ్నకాదు. గత ఒకటి ఒకటిన్నర నెలలుగా మండుతున్నది. సంఘపరివార్‌తో కలిసి అక్కడున్న అకాలీలు ఏమి చేసారో వాళ్ళ ఆత్మశోధన చేసుకోవాలి. మన అత్యంత అందమైన, బలమైన దేశభక్తియుతమైన, స్వాతంత్ర్య పోరాటంలో అధికారులనందించిన పంజాబ్ ఈరోజు మండుతున్నది. ఎందుకు? మతం పేరుతో రాజకీయాలు చేస్తే ఫలితాలు చెడ్డగా వుంటాయి. నేను బెంగాలు నుండి వచ్చాను. చిన్న భూభాగం కోసం అక్కడ ఉద్రిక్తతలు ఏర్పడ్డాయి. చిన్న కోడిపిల్ల దొంగతనం కూడా దొమ్మీలకు దారితీస్తుంది. అమ్మ! మన అశోకస్తంభంమీద 'సత్యమే ఎల్లప్పుడు జయిస్తుంది', అని వ్రాసి వుంది. మీరు అరిచి గోల చేసినా, కొంతమంది కళాకారులతో ప్రదర్శన చేయించినా సత్యం దాచలేరు. నిజం బయటకు వస్తుంది. సత్యం మీద ఒక శ్లోకం వుంది. ముండకోపనిషత్తు నుండి దాన్ని తీసుకున్నారు. "సత్యమే నిలబడుతుంది. అసత్యంకాదు. దివ్యత్వానికి దారి సత్యముతోనే వేయబడుతుంది". ఇది మన జాతీయ మతం, సత్యమే జయిస్తుంది. అహింసే మన మతము. అహింసే పరమ ధర్మం అన్నది బుద్ధుని నుండి, జైనులవరకు, అక్కడి నుండి గాంధీవరకు మన రాజకీయ మార్గదర్శి. కాని ఈ రోజు ఏమి జరుగుతోంది? అహింస పరమధర్మం అన్న దాన్నుండి 'అ' తొలగింపబడి సత్యమేవజయతే ముందు ఉంచబడింది. 'అసత్యం జయిస్తుంది. హింస మన ఆఖరి మతం అయ్యింది' అని ప్రచారంలోకి వస్తోంది. దీనిని మన దేశం అంగీకరించజాలదు.

✶